RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in

సంపుటి : 13 సంచిక : 250 | బుధవారం, ఫిబ్రవరి 18 2026 | ఎడిటర్ : బట్టు లక్ష్మీనారాయణ, | పేజీలు : 6 వెల : రూ. 5.00

Hyderabad, Vijayawada, Vishakapatnam Tirupathi, Ananthapuram,Guntur,Nellor,Ongole,kadapa, Medak, Sangareddy, Siddipet, Nalagonda, Karimnagar,

### తెలంగాణ గ్రామీణ క్రీడా రంగానికి

## సాంకేతిక హంగులు

**మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకు సీఎం కప్**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**



**హైదరాబాద్,ఫిబ్రవరి 17 :** తెలంగాణ గ్రామీణ క్రీడా రంగానికి ప్రోత్సాహం ఇచ్చే లక్ష్యంతో నిర్వహిస్తున్న రెండో విడత సీఎం కప్ 2025 -26 కు సాంకేతిక హంగులు సమకూర్చి క్రీడాకా రులకు ఇష్టమైన సమాచార

మిగతా2లో...

### గ్లోబల్ మ్యానుఫాక్చరింగ్ కేంద్రంగా

# హైదరాబాద్

- నాణ్యమైన విద్యాసంస్థలకు నెలువుగా నగరం
- జీవవిజ్ఞాన రంగంలో రూ.73,000 కోట్లకు పైగా పెట్టుబడులు
- రెండేళ్లుగా స్పష్టమైన విజన్‌తో ముందుకు వెళుతున్నాం
- బయో ఏషియా సదస్సు ప్రారంభంలో సిఎం రేవంత్






**హైదరాబాద్,ఫిబ్రవరి 17 :** హైదరా బాద్ అంటే చార్మినార్.. బిర్యానీ.. ఫార్మా.. సాఫ్ట్‌వేర్ అని గుర్తు.. కానీ ఇవాళ గ్లోబల్ మాన్యుఫాక్చర్‌కి కేంద్రంగా మారిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నాణ్యమైన విద్యా సంస్థలు.. ఇక్కడ ఉన్నాయి.. హైదరాబా ద్ క్యాపబుల్ సెంటర్‌గా మారిందన్నారు. హైటెక్స్‌లో బయో ఏషియా 2026 సదస్సును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ముందస్తు విజన్,

మిగతా2లో...

### లాటరీలో తొర్రూరును

## కొట్టేసిన కాంగ్రెస్

- 7 సీట్లు మాత్రమే గెలిచినా వరించిన విజయం
- చైర్మన్‌గా శ్రవణ్ కుమార్ ఎన్నిక
- తొర్రూరు చేజారడంతో ఎర్రబల్లి కన్నీరు



**మహబూబాబాద్,ఫిబ్రవరి 17 :** ఉత్కంఠకు తెరదించుతూ తొర్రూరు మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. మున్సిపల్ చైర్మన్ పదవి కోసం జరిగిన హోరాహోరీ పోరులో చివరకు అదృష్టం కాంగ్రెస్ అభ్యర్థిని వరించింది. చైర్మన్ ఎన్నిక ప్రక్రియలో ఇరు వర్గాల బలాబలాలు సమానంగా ఉండటంతో అధికారులు 'లక్కీ డ్రా' పద్ధతిని అనుసరించారు. ఈ డ్రాలో కాంగ్రెస్ అభ్యర్థి, రెండో వార్డు సభ్యుడు శ్రవణ్ కుమార్ విజేతగా నిలిచారు. దీంతో ఎన్నికల అధికారి ఆయన పేరును అధికారికంగా ప్రకటించి పత్రాన్ని అందజేశారు. మున్సిపాలిటీని దక్కించు కోవడంతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకుంటుండగా, బీఆర్ఎస్ క్యాంప్‌లో విషాదం నెలకొంది. తొర్రూర్‌లో మొత్తం 16 వార్డుల్లో బీఆర్ఎస్ 9,

మిగతా2లో...



### జెఇఇ మెయిన్ పరీక్షలో మెరిసిన బీసీ విద్యార్థులు

- పరీక్షకు హాజరైన 318 మంది విద్యార్థులు
- 100పర్సెంటైల్ పైగా సాధించిన 5గురు విద్యార్థులు
- 80 కంటే ఎక్కువ పర్సంటైల్ సాధించిన 28మంది విద్యార్థులు
- అభినందించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, 17 :** దేశవ్యాప్తంగా మొదటి విడతలో జరిగిన జెఈఈ మెయిన్ ప్రవేశ పరీక్షలో బీసీ గురుకుల ఇంటర్ విద్యార్థులు 318 మంది విద్యార్థులు హాజరు కాగా వారిలో ఐదుగురు విద్యార్థులు 90 కంటే ఎక్కువ పర్సంటైల్ సాధించారు.

మిగతా2లో...

### తెలంగాణ భవన్‌లో

## కెసిఆర్ జన్మదిన వేడుకలు

- 72 కిలోల కేక్ కట్ చేసిన పార్టీ నేతలు
- తెలంగాణ ఉద్యమ నేపథ్య పాటలు, డాక్యుమెంటరీ విడుదల
- కెసిఆర్ మళ్లీ సిఎం అవుతారన్న మాజీమంత్రి తలసాని
- ముమ్మాటికీ కెసిఆర్ మాత్రమే తెలంగాణ జాతిపిత అన్న కెటిఆర్



**హైదరాబాద్,ఫిబ్రవరి 17 :** బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు మంగళవారం తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. మాజీమంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ , యువ నాయకులు తలసాని సాయి కిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు అతిథులుగా హాజరయ్యారు. కేసీఆర్ 72 వ జన్మదినాన్ని పురస్కరించుకుని 72 కిలోల భారీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు, తెలంగాణ ఉద్యమం నేపథ్యంతో రూపొందించిన పాటలు, డాక్యుమెంటరీని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తన ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప వ్యక్తి గా కేసీఆర్‌చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. పదేళ్ల పాలనలో దేశం అబ్బురపడే విధంగా అనేక పథకాలు అమలు చేసిన ఘనత కేసీఆర్ దక్కుతుందని పేర్కొన్నారు. అధికారం ఎవరికీ

మిగతా2లో...

### క్యూర్ పరిధిలో

## ఇందిరమ్మ ఇండ్లు

- మార్చి చివరి నాటికి లబ్దిదారుల ఎంపిక
- అసంపూర్తి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం
- యుద్ధప్రాతిపదికన లబ్దిదారుల ఎంపిక
- ఆర్,ఆర్, ఆర్, ఓ ఆర్ ఆర్ మధ్య అఫర్డబుల్ హౌసింగ్ పాలసీ
- నెలాఖులోగా ఇండ్ల స్థలాలు కలిగిన 28వేల మందికి ఇందిరమ్మ ఇండ్లు
- హౌసింగ్ పాలసీపై అధికారులతో మంత్రుల సమీక్ష



**హైదరాబాద్,ఫిబ్రవరి 17 :** హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల క్యూర్ (కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ)పరిధి లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఇందుకు సంబంధించి వచ్చే మార్చి చివరినాటికి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తామని ప్రకటించారు. మురికివాడల్లో ఇందిరమ్మ మోడల్ కాలనీలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థలాల సేకరణ, అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం పూర్తి, పూర్తయిన ఇండ్ల కేటాయింపు తదితర అంశాలపై మంగళవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు డి. శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, మైనార్టీ సంక్షేమ శాఖ

మిగతా2లో...




### కఠిన షరతులతో ఐబొమ్మ

## రవికి బెయిల్

- ఇంటర్నెట్ వాడడానికి నిషేధం
- కోర్టుక పాస్ పోర్టు సరెండర్
- విదేశాలకు వెళ్లడానికి వీల్లేదు

**హైదరాబాద్,ఫిబ్రవరి 17 :** టాలీవుడ్‌తో పాటు ఇతర చిత్ర పరిశ్రమలను వణికించిన పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' వ్యవస్థాపకుడు రవికి న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. అయితే, ఈ బెయిల్ సాధారణంగా కాకుండా అత్యంత కఠినమైన నిబంధనలతో కూడి ఉండటం గమనార్హం. గత కొంతకాలంగా సాగుతున్న విచారణ అనంతరం, ఆయనకు ఉపశమనం కలిగిస్తూ బెయిల్ మంజూరు చేస్తూ, భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి చర్యలకు పాల్పడకుండా కోర్టు పలు ఆంక్షలు విధించింది. ప్రధానంగా రవి ఇంటర్నెట్ వినియోగంపై కోర్టు పూర్తిస్థాయిలో ఆంక్షలు విధించింది.

మిగతా2లో...



### విశాఖకు చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**అమరావతి ఫిబ్రవరి 17 :** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విశాఖ పట్నానికి చేరుకున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఆమె విశాఖ నేవల్ ఎయిర్ స్టేషన్ దేగాకు ప్రత్యేక విమానంలో చేరుకున్నారు. ఈ సందర్భంగా ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ , మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి స్వాగతం పలికారు. విశాఖపట్నంలో జరగనున్న

మిగతా2లో...

## కృత్రిమ మేధ కళ్లద్దాలు

- ఏఐ అద్దాలతో దర్శనమిచ్చిన ప్రధాని మోడీ

**ముంబై,ఫిబ్రవరి 17 :** భారత్ ఆతిథ్యమిస్తున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పో-2026, సమిట్ ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ సదస్సు జరుగుతోన్న వేళ మన స్టార్టప్ 'సర్వం ఏఐ' చేసిన ప్రకటన వార్తల్లో నిలిచింది. త్వరలో ఏఐ స్మార్ట్ గ్లాసెస్ తీసుకువస్తామని వెల్లడించింది. ఆ అద్దాలు ధరించిన ప్రధాని మోదీ ఫొటో ఇప్పుడు నెట్టింట్లో వైరల్‌గా మారింది. కాగా...కృత్రిమ మేధ రంగంపై విస్తృతంగా చర్చించేందుకు, అత్యాధునిక ఆవిష్కరణలపై అవగాహన కల్పించే లక్ష్యంతో భారత్‌లో ఏఐ సమిట్ జరుగుతోంది. ఏఐ ప్రయాణంలో భారత్ ముందు వరుసలో నిలిచిందని, దాని పురోగతి.. లక్ష్యం, బాధ్యతలను ప్రతిబింబిస్తుందని ఇప్పటికే మోదీ పేర్కొన్న సంగతి తెలిసిందే. బెంగళూరు కేంద్రంగా 2023లో వివేక్ రాఘవన్, ప్రత్యూష్ కుమార్ ఈ సర్వం ఏఐని

మిగతా2లో...





### పెళ్లికి ముందే శారీరక సంబంధాలు సరికాదు

**వ్యక్తి గురించి తెలుసుకోకుండా మోసపోతే ఎలా**

**కేసు విచారణ సందర్భంగా సుప్రీం హితోక్తులు**

**న్యూఢిల్లీ, 17 :** నేటి కాలంలో సోషల్ మీడియా, మ్యాట్రిమోనీ సైట్ల ద్వారా పరిచయాలు పెరిగి మోసపోతున్న ఘటనలు ఎక్కువవుతున్న

మిగతా2లో...

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

# గ్లోబల్ మ్యానుఫాక్చరింగ్ కేంద్రంగా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

పాలసీతో ముందుకు వెళుతున్నామని అన్నారు. గత రెండు సంవత్సరా ల్లోనే, జీవవిజ్ఞాన రంగంలో రూ.73,000 కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయన్నారు. కొద్ది వారాల క్రితం దావోస్‌లో మా కొత్త లైఫ్ సైన్సెస్ పాలసీని ప్రకటించాం.. జీనోమ్ వ్యాలీని విస్తరించాం.. ప్రపంచ స్థాయి పరిశోధన, ఆవిష్కరణలకు 'వన్-బయో'ను ప్రారంభించాం.. గ్రీన్ ఫార్మా సిటీని వేగవంతం చేసాం? అనేక గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లను ఆహ్వానించామని తెలిపారు. ఇది సాధారణ అభివృద్ధి కాదు.. ఇది దృఢమైన దృష్టి ఫలితమని వెల్లడించారు. దానికి ప్రత్యక్ష సాక్ష్యం బయోఏషియా 2026 అని సీఎం తెలిపారు. ఈ సభను చూస్తుంటే నేను గర్వంగా చెప్పగలను.. బయోఏషియా తన పేరును దాటి, బయో-వరల్డ్‌గా మారుతోందని సీఎం రేవంత్ తెలిపారు. ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా ఉన్న 500 ప్రముఖ సంస్థలకు చెందిన 4,000 మందికి పైగా ప్రతినిధులు ఇక్కడ హాజరయ్యారు.. ఫార్మా, బయోసైన్సెస్, బయోటెక్, బల్క్ డ్రగ్స్, వ్యాక్సిన్లు, ఆరోగ్య రంగాల్లో ప్రముఖులు, బిజినెస్ లీడర్స్ మనతో ఉన్నారని తెలిపారు. సైన్స్, ఏఐ బయోటెక్ వంటి రంగాల్లో ప్రముఖులను కలిసినప్పుడు అసాధారణమైన ఫలితాలు వస్తాయన్నారు. హైదరాబాద్‌లో జరుగుతున్న బయోఏషియా సదస్సు దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరం లాంటి అంతర్జాతీయ గుర్తింపు పొందుతుందన్న నమ్మకం నాకు ఉందని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. తెలంగాణతో పాటు ముఖ్యంగా జీవవిజ్ఞాన రంగంపై మా దృష్టిని మీతో పంచుకుంటాను. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడం మా లక్ష్యమన్నారు. ప్రస్తుత జీవ విజ్ఞాన ధోరణులను చూస్తే పరిశోధన సంస్థలు, కార్పొరేట్లు, స్టార్టప్‌లు, చిన్న మధ్య తరహా సంస్థలు, ప్రభుత్వం మధ్య బలమైన భాగస్వామ్యం అవసరమని తెలిపారు. మీరు విశ్వసనీయమైన, స్థిరమైన, భవిష్యత్తు కోసం మంచి వాతావరణాన్ని కోరుకుంటున్నారు. తెలంగాణ అలాంటి వాతవరణాన్ని కల్పిస్తుంది. దీనికి సమాధానం హైదరాబాదేనని అన్నారు. బల్క్ డ్రగ్స్ నుండి బయాలజిక్స్ వరకు, తయారీ నుండి ఆవిష్కరణ వరకు, భారతదేశం నుండి ప్రపంచ స్థాయి వరకు తెలంగాణ ముందుకు సాగుతోందన్నారు. మేము కేవలం భారతదేశంలోనే పోటీ పడటం లేదు, ప్రపంచంలోని అగ్రగామి క్లస్టర్లతో పోటీ పడుతున్నామని తెలిపారు.

# తెలంగాణ గ్రామీణ క్రీడా రంగానికి సాంకేతిక హంగులు

(మొదటి పేజీ తరువాయి)

వ్యవస్థ ఏర్పాటు చేయడం సంతోషకరమని తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్లో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండో విడత సిఎం కప్ ఆప్‌ను రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి ఎండి డాక్టర్ సోని బాలాదేవి లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ క్రీడా రంగానికి పెద్ద పీట వేసే లక్ష్యంతో మట్టిలో మాణి క్యాలను గుర్తించే విధంగా తెలంగాణ క్రీడా శాఖ సీఎం కప్ నిర్వహి ంచడం అభినందనీయమని అన్నారు. యువకులు, విద్యా ర్థులు వ్యసనాల బారిన పడకుండా మైదానాలకు తరలి రావాలన్న ప్రభుత్వ లక్ష్యం మేరకు నిర్వహిస్తున్న ఈ పోటీల్లో దాదాపు నాలుగున్నర లక్షల మంది క్రీడా కారులు గ్రామీణ మండల అసెంబ్లీ జిల్లా స్థాయిలో పాల్గొని అందులోంచి 22,000 మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం హర్షణీయమని అన్నారు. క్రీడాకారు లకు ఎప్పటి కప్పుడు సమాచా రాన్ని తెలియజేసే విధంగా సీఎం కప్ గేమ్స్ పేరిట నీలమణి యాప్ ద్వారా ఏఐ కాల్ సెంట ర్ ద్వారా 24 గంటల సమాచా రాన్ని క్రీడాకారులకు అందుబా టులో ఉంచడం అభినందనీయమని అన్నారు.

# తెలంగాణ భవన్‌లో కెసిఆర్ జన్మదిన వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

శాశ్వతం కాదని, అధికారంలో ఉన్నామని దౌర్జన్యాలు చేస్తామంటే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలకు గతంలో ఏ ముఖ్యమంత్రి ప్రచారం చేయలేదని, కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రచారం నిర్వహించిన, దౌర్జన్యాలు, బెదిరింపులకు పాల్పడిన చెప్పుకోదగ్గ ఫలితాలు కాంగ్రెస్ పార్టీ సాధించలేదని విమర్శించారు. మూడేళ్ళ తర్వాత వచ్చేది తమ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, సుధీర్ రెడ్డి, తెలంగాణ భవన్ ఇంచార్జి రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఉద్యమ కారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఏ జాతి నీది? ఏ జాతికి జాతిపిత అని అడిగిన సన్నాసికి ఇవన్నీ చెప్తా ఉన్నా. తెలంగాణలో రెండే జాతులు ఉన్నాయి. ఒకటి తెలంగాణ వాదుల జాతి, రెండవది తెలంగాణ ద్రోహుల జాతి. మాది ఫైటెర్ల జాతి, మీది ట్రెయిటర్ల (ద్రోహుల) జాతి. మాది కేసీఆర్ లాంటి టైర్ల జాతి, నీది మరి ట్రెయిటర్ల జాతి' గుర్తుపెట్టుకో.. కేసీఆర్ ఎన్నడూ చెప్పుకోలేదు నేను జాతిపితనని. ప్రజలు పిలుచుకున్నారు. ఎవరైతే స్వాతంత్ర్యం తెచ్చిండో తమ జాతికి, ఆయనను జాతిపితగా ప్రజలు పిలుచుకు ంటున్నారని కేటీఆర్ స్పష్టం చేశారు. పెద్దమనిషి, మా తెలంగాణకు బాపు లాంటి పెద్దమనిషి కాబట్టే ఇవాళ మేము గర్వంగా చెప్తున్నాం సర్వసాధారణంగా ఏ తండ్రి అయినా ఆ కొడుకుకు, ఆ పిల్లలకు హీరోగా ఉంటారు. కానీ నా తండ్రి ఇవాళ తెలంగాణకు హీరో, అది తెలంగాణ జాతికి మొత్తానికి హీరో. ఇది వాస్తవం. కొంతమంది మాట్లాడుతున్నారు ఆనవాళ్లు చెరిపేస్తామని. కేసీఆర్ జన్మదిన సందర్భంగా నేను చెప్తా ఉన్నా తెలంగాణనే కేసీఆర్ ఆనవాళ్లు కదా..! తెలంగాణ రాష్ట్రమే కేసీఆర్ ఆనవాళ్లు కదా..! దాన్ని ఎట్లా చెరిపేస్తావురా సన్నాసి..? నువ్వు మమ్మల్ని ఎన్ని తిట్టినా, ఎన్ని బూతులు మాట్లాడినా ఒకటి మాత్రం వాస్తవం.. ఆయన ఒక శిఖరం, నువ్వు ఒక శునకం. నీ స్థాయి గదే, నీ బతుకు గదే. అందుకే నీకంటే ఇవాళతెలంగాణలోపుట్టిన ప్రతి బిడ్డకు తెలుసనన్నారు.

# క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ తో కలిసి సమీక్షించారు. ఈ సమావేశంలో హౌసింగ్ కార్యదర్శి విపి గౌతమ్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, మూడు మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు పాల్గొన్నారు. పట్టణాల్లోని మురికివాడల్లో జీవనం కొనసాగిస్తున్న పేదలు అక్కడే ఉండడానికి ఇష్టపడు తున్నారని ముఖ్యంగా హైదరాబాద్ నగరానికి దూరంగా ఇండ్లు నిర్మించి ఇస్తే తమ జీవనోపాధికి ఇబ్బంది కలుగుతుందన్న ఉద్దేశంతో ఇండ్లు తీసుకోవడానికి ఆసక్తి చూపడం లేదని హైదరాబాద్‌కు దూరంగా గతంలో 42వేల ఇండ్లను నిర్మించగా అందులో సగం మంది మాత్రమే అక్కడ నివసిస్తున్నారని ఇటీవల నిర్వహించిన క్షేత్రస్థాయి సర్వేలో తేలిందని సమావేశంలో అధికారులు మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. అలాగే చాలాచోట్ల బోగస్ లబ్దిదారులు కూడా ఉన్నారని అధికారులు మంత్రులకు వివరించారు. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకొని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనలకు అనుగుణంగా ,నిరుపేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా, వారి నివాస ప్రాంతాలకు దగ్గరగా స్థానిక పరిస్థితులను బట్టి ఐదు నుంచి 10 అంతస్థుల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలనే ఆలోచన చే?స్తున్నామని ,వచ్చే క్యాబినెట్ సమావేశంలో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ముగ్గురు మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు, నాలుగు జిల్లాల కలెక్టర్లు సమన్వయంతో వారి వారి ప్రాంతాలలో స్థలాలను గుర్తించి ఎన్ని ఇండ్లు నిర్మించవచ్చు, ఎంతమంది లబ్దిదారులు ఉన్నారు వంటి వివరాలతో పదిరోజుల్లో నివేదిక అందజేయాలని ఆదేశించారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మురికివాడల్లో స్థలం ఉన్నవారు అంగీకరిస్తే ఆ ప్రాంతంలో జీప్లస్ 5 వరకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి అభివృద్ధి చేయాలన్న ఆలోచన చేస్తున్నామని జేఎన్‌ఎన్‌యూ ఆర్ ఎం పథకంలో నిర్మించిన ఇండ్లు శిధిలావస్థకు చేరాయని వాటి స్థానంలో కూడా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే ఆలోచన చేస్తున్నామన్నారు. మూడు మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో ఇండ్ల స్థలాలు ఉన్న 28వేల మంది లబ్దిదారులకు ఈనెల చివరిలోగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేయాలని అధికారులను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న, ఇప్పటికే పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు మార్చి చివరినాటికి లబ్దిదారులను ఎంపిక చేయాలని ఆయా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న ఇండ్లకు లబ్దిదారులను గుర్తించి ఆ లబ్దిదారులే ఆ ఇండ్లను పూర్తి చేసుకోవడానికి అంతకుముందు ఖర్చుచేసిన మొత్తాన్ని పరిగణనలోకి తీసుకొని మిగిలిన నిధులను హౌసింగ్ కార్పొరేషన్ నిధులను మంజూరు చేస్తుందని తెలిపారు. చాలా చోట్ల ఇండ్లు తీసుకొని అక్కడ నివాసం లేని వారిని గుర్తించి నోటీసులు జారీ చేయాలని , అలాగే బోగస్ లబ్దిదారులను కూడా గుర్తించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అనర్హుల స్థానంలో రాజకీయాలకు అతీతంగా సమీపంలో ఉన్నఅర్హులైన పేదలను ఎంపిక చేయాలని కలెక్టర్లకు సూచించారు. 2 బిహెచ్‌కే నివాస ప్రాంతాలలోని ప్రతి ఇంటికి తాగునీరు, విద్యుత్, డ్రైనేజ్ వంటి కనీస వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ పంపిణీ సంస్థలు విద్యుత్ మీటర్లను లబ్దిదారుల పేర్లకు బదిలీ చేయాలని అలాగే 2బిహెచ్‌కే కాలనీల్లో తాగునీటి సరఫరా మౌలిక సదుపాయాలు, ఎస్టీపీలు, మరియు యూజీడీల వ్యవస్థ హైదరాబాద్ వాటర్ బోర్డు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఓర్,ఆర్, ఆర్, – ఓ ఆర్ ఆర్ మధ్య అఫర్డబుల్ హౌసింగ్ పాలసీ ఆర్,ఆర్, ఆర్, – ఓ ఆర్ ఆర్ పరిధిలో మధ్యతరగతి ప్రజల కోసం గతంలో కెపిహెచ్‌బిలో నిర్మించిన మాదిరిగానే ఇండ్లను నిర్మిస్తామని ఇందుకు నాలుగు ప్రాంతాల్లో స్థలాలను గుర్తించి పది రోజుల్లో నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

# కఠిన షరతులతో ఐబొమ్మ రవికి బెయిల్

(మొదటి పేజీ తరువాయి)

ఆయన ఎలాంటి ఇంటర్నెట్ సౌకర్యాన్ని సొంతంగా వాడకూడదని, ఒకవేళ అత్యవసర పరిస్థితుల్లో వాడాల్సి వస్తే కేవలం పోలీసుల ముందస్తు అనుమతితో మాత్రమే వినియోగించాలని స్పష్టం చేసింది. దీనితో పాటు నిందితుడు దేశం విడిచి వెళ్లకుండా కట్టడి చేస్తూ, ముందస్తు అనుమతి లేకుండా విదేశాలకు వెళ్లకూడదని ఆదేశించింది. భద్రతా చర్యల్లో భాగంగా రవి తన పాస్‌పోర్ట్‌ను వెంటనే కోర్టులో డిపాజిట్ చేయాలని న్యాయస్థానం కీలక ఉత్తర్వులు జారీ చేసింది.కొత్త సినిమాలు విడుదలైన గంటల్లోనే వాటిని తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తూ చిత్ర పరిశ్రమకు కోట్లాది రూపాయల నష్టాన్ని చేకూర్చారనే ఆరోపణలపై రవి అరెస్ట్ అయ్యారు. ప్రస్తుతం కేసు దర్యాప్తులో ఉన్నందున, ఆయన మళ్లీ వెబ్‌సైట్ నిర్వహణ లేదా పైరసీ పనులు చేపట్టకుండా ఉండేందుకే కోర్టు ఇంటర్నెట్‌పై ఇటువంటి అరుదైన, కఠినమైన ఆంక్షలు విధించినట్లు తెలుస్తోంది.

# జెఇఇ మెయిన్ పరీక్షలో మెరిసిన బీసీ విద్యార్థులు

(మొదటి పేజీ తరువాయి)

మరో 28మంది విద్యార్థులు 80 కంటే ఎక్కువ పర్సంటైల్ సాధించారు. బాలికల విభాగంలో ఏ. నిత్య (92.19) , సిహెచ్ గాయత్రి ( 91.50), ఎం. సహస్ర ( 87.69), పి. చరిత(86.20), ఎం. స్నేహ(85.09) పర్సంటైల్ సాధించారు. బాలుర విభాగంలో ఎం. నరేందర్(91.58), ఆర్ . కౌశిక్ (91.25), బి.మల్లేష్( 90.50), బి.హరీష్ (89.19), డి.రోహన్(88.05) పర్సంటైల్ సాధించారు. గతంలో రెండు సీఓఈ లలో విద్యార్థులకు పోటీ పరీక్షలకు కోచింగ్ ఇస్తుండగా తమ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పది సీఓఈ లను ఏర్పాటు చేయడమే కాకుండా లాంగ్ టర్మ్ కోచింగ్ కూడా ఇస్తున్నదని ఈ అవకాశాన్ని వినియోగించుకుని విద్యార్థులు అధిక సంఖ్యలో పోటీ పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించారని, రానున్న రోజుల్లో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు ఆకాంక్షించారు. అత్యుత్తమ ప్రతిభను చూపిన విద్యార్థినీ, విద్యార్థులను, బోధనా సిబ్బందిని మంత్రి , బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ఈ. శ్రీధర్ , ఐఏఎస్, ఎంజెపి సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు ఐఎఫ్ఎస్ అభినందించారు.

# విశాఖకు చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

(మొదటి పేజీ తరువాయి)

ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ( ఐఎఫ్ఆర్)లో పాల్గొనేందుకు ఆమె విశాఖకు చేరుకున్నారు. రేపు జరుగనున్న కార్యక్రమంలో ఏపీ సీఎం నాయుడుతో పాటు రాష్ట్ర గవర్నర్, డిప్యూటీ సీఎం, ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాగూర్ తదితరులు హాజరు కానున్నారు.

# కృత్రిమ మేధ కళ్లద్దాలు

(మొదటి పేజీ తరువాయి)

స్థాపించారు. గ్లాసెస్ గురించి ప్రత్యూష్ ఒక వీడియోను షేర్ చేశారు. ఆ గ్లాసెస్‌కు 'సర్వం కేజ్' అని పేరుపెట్టారు. ఆ తర్వాత మోదీ ఆ అద్దాలను ధరించిన ఫొటోను షేర్ చేశారు. 'వాటిని ధరించిన మొదటి వ్యక్తి ఎవరో తెలుసా..? ప్రధానమంత్రి' అని ప్రత్యూష్ తన పోస్టులో రాసుకొచ్చారు. అది ఏఐ ఇంపాక్ట్ సమిట్‌లో దిగిన చిత్రంగా తెలుస్తోంది. సర్వం కేజ్ కళ్లద్దాలను భారత్‌లోనే అభివృద్ధి చేశామని కుమార్ వెల్లడించారు. ఇది తొలి స్వదేశీ ఏఐ హార్డ్‌వేర్ అని పేర్కొన్నారు. 'ఇది యూజర్ రియల్ వరల్డ్‌లో చూసేవాటిని గమనిస్తుంది.. అర్థం చేసుకుంటుంది.. ప్రతిస్పందిస్తుంది.. క్యాప్చర్ చేస్తుంది' అని వాటి పనితీరు గురించి వివరించారు. త్వరలో వాటికి చాట్ ఫీచర్‌ను కూడా తీసువస్తామని చెప్పారు. ఏఐ గ్లాసెస్‌ను తమ అవసరాలకు అనుగుణంగా కస్టమైజ్ చేసుకోవచ్చు. మేలో ఈ ప్రొడక్ట్ మార్కెట్‌లోకి రానుంది.ప్రపంచవ్యాప్తంగా ఈ స్మార్ట్ గ్లాసెస్ పై ఆసక్తి పెరుగుతోంది. మెటా ఇప్పటికే 'రేబ్యాన్ మెటా' పేరిట గ్లాసెస్‌ను లాంచ్ చేసింది. 2025లో 7మిలియన్ల గ్లాసెస్‌ను విక్రయించింది. త్వరలో యాపిల్ సంస్థ కూడా ఈ తరహా గ్లాసెస్‌ను తీసుకురానుంది. భారత వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ఏఐ నమూనాలపై పనిచేస్తోన్న సంస్థల్లో సర్వం కూడా ఒకటి. ఈ సంస్థ ఇప్పటికే సర్వం అక్షర్ , సర్వం స్టూడియో సారస్ వీ3 ని తీసుకువచ్చింది.

# పెళ్లికి ముందే శారీరక సంబంధాలు సరికాదు

(మొదటి పేజీ తరువాయి)

నేపథ్యంలో అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. వివాహానికి ముందు ఏర్పరచుకునే శారీరక సంబంధాల విషయంలో యువత అత్యంత అప్రమత్తంగా ఉండాలని సుప్రీంకోర్టు సూచించింది. ఒక వ్యక్తి గురించి పూర్తిగా తెలియకుండా లైంగిక సంబంధంలోకి వెళ్లడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించిన ధర్మాసనం, పెళ్లికి ముందు ఎవరినీ సులభంగా నమ్మకూడదని స్పష్టం చేసింది. ఈ వ్యాఖ్యలు చేయడానికి కారణమైన కేసు వివరాల్లోకి వెళితే.. 2022లో ఒక మ్యాట్రిమోనీ సైట్ ద్వారా ఒక యువతికి ఓ యువకుడు పరిచయమయ్యాడు. తాను పెళ్లి చేసుకుంటానని ఆమెను నమ్మించి, పలుమార్లు శారీరక సంబంధం పెట్టుకున్నాడు. అయితే, సదరు యువకుడికి అప్పటికే రెండు పెళ్లిళ్లు అయ్యాయని బాధితురాలికి ఆలస్యంగా తెలిసింది. దీనిపై ఆమె నిలదీయగా, తమకు సంబంధించిన ప్రైవేట్ వీడియోలను బయటపెడతానని అతడు బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడ్డాడు. బాధితురాలి ఫిర్యాదుతో పోలీసులు అతనిపై అత్యాచారం కేసు నమోదు చేశారు.ఈ కేసులో నిందితుడు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనం ఘాటుగా స్పందించింది. ఒకరి గురించి పూర్తి సమాచారం లేకుండా అంతటి సాన్నిహిత్యం ఏర్పరచుకోవాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించింది. పెళ్లి పేరుతో జరిగే ఇలాంటి మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోర్టు ఈ సందర్భంగా గుర్తు చేసింది.

# లాటరీలో తొర్రూరును కొట్టేసిన కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ 7 గెలుచుకోగా.. ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఎంపీ కడియం కావ్యల ఎక్స్అఫీషియో ఓట్లతో కాంగ్రెస్ సంఖ్య 9కి పెరిగింది. రెండు పార్టీల బలాలు సమానం కావడంతో అధికారులు లాటరీ ద్వారా ఛైర్మన్‌ను నిర్ణయించారు. దీంతో కాంగ్రెస్ అభ్యర్థి శ్రావణ్ ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఎంపీ కడియం కావ్య ఎక్స్అఫీషియో ఓటు చెల్లదంటూ బీఆర్ఎస్ శ్రేణులతో ఆందోళనకు దిగిన దయాకర్‌రావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆయన్ను నర్సింహులుపేట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ నేపథ్యంలో ఎర్రబెల్లి మీడియాతో మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు.అయితే, తన రాజకీయ కంచుకోటగా భావించే తొర్రూరు మున్సిపాలిటీ చేజారిపోవడంతో బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తీవ్ర భావోద్వేగానికి లోనై మీడియా ముందే కన్నీళ్లు పెట్టుకున్నారు. తొర్రూరులో బీఆర్ఎస్ ఓటమిని జీర్ణించుకోలేకపోయిన ఎర్రబెల్లి దయాకర్ రావు కార్యకర్తల కష్టాన్ని తలుచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. ప్రాణాలకు తెగించి కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు నేను ఇప్పుడు ఏం సమాధానం చెప్పాలని అంటూ ఆయన కంటతడి పెట్టారు. నాయకులు కేసీఆర్ అంటే ప్రజల్లో ఎంత అభిమానం ఉన్నా, అధికార పార్టీ సాగిస్తున్న అరాచకాలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోలీసుల వ్యవహారశైలిని ఎర్రబెల్లి తీవ్రంగా తప్పుబట్టారు. పోలీసులు కూడా అధికార పార్టీకి తొత్తులుగా మారి పనిచేయడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. ప్రస్తుతం జరుగుతున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని, త్వరలోనే దీనికి ముగింపు పడుతుందని ఆయన హెచ్చరించారు. బీఆర్ఎస్ శ్రేణులు ఈ సందర్భంగా 'జై తెలంగాణ' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు.

# 19న ఢిల్లీకి సిఎం రేవంత్ బృందం

- కాంగ్రెస్ అగ్రనేతలతో భేటీకి పిలుపు
- కేబినేట్‌లో మార్పులు, చేర్పులుపై ఊహాగానాలు

హైదరాబాద్,ఫిబ్రవరి 17 : తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకోబోతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ బృందం ఈ నెల 19న ఢిల్లీకి వెళ్లనుంది. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మారుతున్న రాజకీయ సమీకరణలు, పార్టీ బలోపేతం , భవిష్యత్తు కార్యాచరణపై చర్చించేందుకు ఏఐసీసీ అగ్ర నాయకత్వం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రివర్గంలోని పలువురు కీలక మంత్రులు ఈ పర్యటనలో పాల్గొనబోతున్నారు. వీరితో పాటు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కూడా ఈ సమావేశంలో భాగస్వామి కానున్నారు. 19వ తేదీ ఉదయం ఢిల్లీకి చేరుకోనున్న వీరు, కాంగ్రెస్ అగ్ర నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ , కేసీ వేణుగోపాల్‌తో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. రాష్ట్రంలో పాలన మొదలై రెండేళ్లు దాటిన క్రమంలో, క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితిపై నివేదిక ఇవ్వనున్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఈ భేటీ తర్వాత తెలంగాణ క్యాబినెట్‌లో మార్పులు లేదా చేర్పులు ఉండొచ్చనే ఊహాగానాలు కూడా రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నాయి. ఖాళీల భర్తీతో పాటు పలువురి మంత్రి పదవుల్లో మార్పులు చేర్పులు చోటుచేసుకునే వీలుందని అంటున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలవుతున్న సంక్షేమ పథకాలు, ముఖ్యంగా గ్యారెంటీల అమలు తీరుపై అధిష్టానం సమీక్షించనుంది. అలాగే ఇటీవల వరుస ఎన్నికల్లో కాంగ్రెస్ విజయాలపైనా కాంగ్రెస్ అగ్రనాయకత్వం సంతృప్తితో ఉంది. ప్రభుత్వ పనితీరుతో పాటు పార్టీ నిర్మాణం, సంస్థాగతంగా పార్టీని మరింత బలోపేతం చేయడం , పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీపై అధిష్టానం దిశానిర్దేశర చేయనుంది. అలాగే విపక్షాల విమర్శలను సమర్థవంతంగా తిప్పికొట్టడం , భవిష్యత్తు ఎన్నికల వ్యూహాల గురించి రాహుల్ గాంధీ స్వయంగా నాయకులకు సూచనలు చేసే అవకాశం ఉంది. కాంగ్రెస్ అధిష్టానం ప్రస్తుతం వివిధ రాష్ట్రాల నాయకులతో వరుస సమావేశాలు నిర్వహిస్తోంది. అందులో భాగంగానే 19వ తేదీ ఉదయం తెలంగాణ నేతలతో సమావేశమై, అదే రోజు సాయంత్రం మహారాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వంతో భేటీ కానుంది. రాష్ట్రంలో పార్టీ స్థితిగతులను మెరుగుపరచడంతో పాటు, ప్రభుత్వం , పార్టీ మధ్య సమన్వయాన్ని పెంచడమే ఈ పర్యటన ప్రధాన ఉద్దేశ్యంగా కనిపిస్తోంది.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
# హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

## తెలంగాణ తొలి సీఎంకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన, మంచి రెడ్డి కిషన్ రెడ్డి


**- రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి. రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి.**



(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి17:- ఇబ్రహీంపట్నం లో కెసిఆర్ కేసీఆర్ అనే మూడు అక్షరాలు జై తెలంగాణ యుద్ధ నినాదం, దశాబ్దాల ఆకాంక్షల ప్రతిధ్వని, తెలంగాణ ఆత్మగౌరవ గర్జన, కేసీఆర్ అంటే.. ఉద్యమ స్ఫూర్తికి ప్రతిరూపం, తెలంగాణ ప్రజల గుండెల్లో నిత్య సూర్యోదయం. కేసీఆర్ ఒక ఉద్యమం, ఒక విజన్, ఒక ప్రభంజనం.యావత్ తెలంగాణను ఏక తాటిపై నడిపి, ఉద్యమం పుట్టించి, ఆ ఉద్యమాన్ని రాష్ట్ర ఆవిర్భావంగా తీర్చిదిద్దిన దృఢసంకల్పం.మీ అడుగులు ఆత్మగౌరవ పోరాటానికి దారులు చూపాయి. మీ ఆలోచనలు అణగారిన గుండెలకు ఆత్మబలాన్ని అందించాయి. మీ వ్యూహాలు ఆధిపత్య శక్తుల కుట్రల్ని పటాపంచలు చేశాయి.మీ పట్టుదల, మీ పరిణతి, మీ నిబద్ధత, మీ నిర్భీతి తరతరాల వివక్షా విద్రోహాల నుంచి తెలంగాణను విముక్తి చేశాయి. ప్రతి తరానికి ఒక టార్చ్‌బేరర్ ఉంటారు...కానీ తెలంగాణకే టార్చ్ బేరర్ మన కేసీఆర్.ఉద్యమనిర్మాతగా ప్రగతి ప్రదాతగా దేశచరిత్రలో సువర్ణాధ్యాయాన్ని లిఖించుకున్న మీ జన్మదినం తెలంగాణ ప్రజలకు పర్వదినం... మీరు నిండు నూరేళ్లు సంపూర్ణ ఆరోగ్యంతో వర్ధిల్లాలని, జాతికి మీ నాయకత్వం మరిన్ని దశాబ్దాలు దిశా నిదర్శనం చేయాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. తెలంగాణ ప్రజలకు ఎనలేని విశ్వాసం, ఎనలేని ప్రేరణ అయిన ప్రియతమ నేత కేసీఆర్ కి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు.. అని తెలియజేసిన టిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు.

## కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

**- తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీర్మారు మల్లన్న.**




(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి17:- ఆయన 100 సంవత్సరాలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. వ్యక్తిగతంగా కేసీఆర్ తో నాకు ఎలాంటి పంచాయతీ లేదు.,కానీ ప్రజాస్వామ్యంలోకి వచ్చేసరికి ప్రశ్నించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిదే,1200 మంది అమరుల త్యాగాలతో సాధించిన ఈ తెలంగాణను కేవలం కల్వకుంట్ల కుటుంబానికి పరిమితం చేసిన కెసిఆర్ తోనే నా పంచాయితీ!అమరుల రక్తపు చరిత్రపై కల్వకుంట్ల కుటుంబ రాజకీయాల కోట కట్టిన కెసిఆర్,ఒకప్పుడు మిగులు బడ్జెట్‌తో ప్రారంభమైన ఈ రాష్ట్రం లక్షల కోట్ల అప్పుల భారంలోకి వెళ్లడం, నేటికీ ఒక పూట భోజనం కోసం ఇబ్బంది పడుతున్న కుటుంబాలు ఉండడం బాధాకరం, ఆ1200 మంది అమరుల కుటుంబాల తరఫున, రాష్ట్ర ప్రజల తరఫున మరొక్కసారి మాజీ ముఖ్య మంత్రి వర్యులు కెసిఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు. తెలియజేసిన మల్లన్న.

## ఎన్నికల సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే సవిత ఇంద్రారెడ్డి



(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి17:- ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో చైర్మన్, వైస్‌చైర్మన్ ఎంపికపై సమీక్ష నిర్వహించారు.ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి ఇన్‌చార్జిగా మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని పార్టీ అధిష్ఠానం నియమించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆమె, రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ఇన్‌చార్జ్ శంబిపూర్ రాజు, బీఆర్ఎస్ కౌన్సిలర్లతో కలిసి ఇబ్రహీంపట్నంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.మున్సిపాలిటీలో చైర్మన్, వైస్‌చైర్మన్ ఎంపికపై విస్తృతంగా చర్చించి, రాజకీయ పరిస్థితులను సమీక్షించారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, మంచిరెడ్డి కిషన్ రెడ్డి పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారూ.

## కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ నేతలు



(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి17:-తెలంగాణ రాష్ట్ర సాధకుడు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా జిల్లలగూడ క్యాంపు కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించబడింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సెక్రటరీ సామ మహేందర్ రెడ్డి హాజరై, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.కామేష్ రెడ్డి, అర్కల భూపాల్ రెడ్డి, కందివనం రవీందర్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి తదితర నాయకులతో కలిసి కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధి పథంలో నడిపించిన మహానాయకుడు కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రమన్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి. ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, శ్రీనివాస్ నాయక్,మాదారి రమేష్. సునీత, బిందు, నిర్మలా రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లాలో మోడల్ అంగన్వాడి కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**- పోషకాహార లోపం ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్**



సూర్యాపేట ఫిబ్రవరి 17:(హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్) జిల్లాలో మోడల్ అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు మహిళా, శిశు, దివ్యాంగుల ಆ వయో వృద్ధుల శాఖ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మోడల్ అంగన్వాడి కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అంగన్వాడి కేంద్రాల లో పిల్లల ఎత్తు బరువు పరిశీలించి పోషక లోపం ఉన్న పిల్లల పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలో పిల్లల కి ప్రత్యేక నూతన ప్రి స్కూల్ సిలబస్ ప్రకారం బోధించే విధంగా చర్యలు తీసుకోవాలని, అంగన్వాడీ కేంద్రాలు ఓపెన్ చేసి పోషన్ ట్రాకర్ ద్వారా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. వయో వృద్ధుల మెయింటెనెన్స్ కేసులు, సమస్యలు పరిష్కరించాలనీ మహిళాల పట్ల ఎలాంటి ఆకృత్యాలు జరగకుండా చట్టాల పై అవగాహన కల్పించాలని అయన అన్నారు ఈ సమీక్ష సమావేశం లో జిల్లా శిశు సంరక్షణ ,ఉమెన్ వెల్ఫేర్, వయో వృద్ధుల గురించి చేయవ లసిన వివిధ విషయాల పై సమీక్షించారు . అంగన్వాడి కేంద్రాల లో టాయిలెట్, డ్రింకింగ్ వాటర్ , రిపేర్స్ తొందర గా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కే.నరసింహారావు , సూపరిం డెంట్, జి.హుస్సేన్, డిసిపివో రవి కుమార్, ఎఫ్.ఆర్.వో బి.వినోద్ కుమార్, సంకల్ప జిల్లా కోఆర్డినేటర్ చైతన్య పాల్గొన్నారు

## రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్ల సేవలను కొనసాగించాలి

**రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) గారికి వినతి పత్రం**



రంగారెడ్డి జిల్లా: ఫిబ్రవరి 17 (హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్) గత వారం జజూూ కార్యాలయం నుండి జారీ చేయబడిన మెమో ప్రకారం రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్ల సేవలను నిలిపివేయాలని ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో, రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న సుమారు 632 మంది టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లు మరియు రంగారెడ్డి జిల్లాలో పని చేస్తున్న (42) మరియు వారి కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నాయి.ఈ సందర్భంగా, గత ప్రభుత్వాలచే నియమించబడిన టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లు ఎంతో కాలంగా రెవెన్యూ శాఖలో నిరంతరాయంగా సేవలు అందిస్తూ శాఖ పరిపాలనలో కీలక పాత్ర పోషిస్తున్నామని మాలో చాలా మంది వయోపరిమితి దాటిపోయినందున ఇతర ప్రభుత్వ ఉద్యోగాలకు కూడా అర్హత కోల్పోయిన పరిస్థితి ఏర్పడిందని వివరించారు.ముఖ్యంగా, ఈ 632 మంది సిబ్బంది మరియు వారి కుటుంబాల సామాజిక భద్రత, ఆర్థిక స్థిరత్వం మరియు జీవనోపాధి పూర్తిగా ఈ ఉద్యోగంపై ఆధారపడి ఉన్న నేపథ్యంలో, వారి సేవలను నిలిపివేయడం వలన తీవ్రమైన ఆర్థిక మరియు సామాజిక సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని విన్నవించుకోవటం జరిగినది.ఇట్లుటైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లు రమేష్, రాజు, అనిల్, శ్రీనివాస్, పరమేశ్వర్,సుజాత, కామాక్షి, వనజ, మరియు వివిధ కలెక్టరేట్ , ఆర్డీఓ మండల ఆపరేటర్లు పాల్గొన్నారు

## హైవేలపై ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు ఏర్పాట్లు చేయాలి

**- మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి.**






(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి17:- జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా హయత్ నగర్‌లో రోడ్డు విస్తరణ పూర్తయినప్పటికీ ప్రజల భద్రత కోసం ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ఏర్పాటు చేయకపోవడం తీవ్ర ఆందోళనకరమని మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మీడియాతో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రహదారికి ఇరువైపులా వందలాది కాలనీలు ఉండటంతో ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో ప్రజలు, విద్యార్థులు, వృద్ధులు రోడ్డు దాటాల్సి వస్తోందని తెలిపారు. అయితే సురక్షితంగా రోడ్డు దాటేందుకు సరైన ఏర్పాట్లు లేకపోవడంతో ప్రమాదాలు పెరిగి అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో కూడా కాలనీవాసులతో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించి ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణాన్ని డిమాండ్ చేశామని, ఆ సమయంలో అధికారులు నామమాత్రంగా పనులు ప్రారంభించి తరువాత మధ్యలోనే నిలిపివేసి వెళ్లిపోయారని విమర్శించారు. ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకొని, హయత్ నగర్ డిపో సమీపంలో వెంటనే ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులు మరియు జాతీయ రహదారి శాఖను మాజీ కార్పొరేటర్ డిమాండ్ చేశారు. ప్రజల భద్రత కోసం తాము ఎల్లప్పుడూ ప్రజలతో కలిసి పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.

## తెలంగాణ అమరవీరుడు సిరిపురం యాదయ్య విగ్రహావిష్కరణలో పాల్గొన్న చిక్కిరి శ్రీకాంత్

**- (టిఎస్ఎస్ఓ) తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిక్కిరి శ్రీకాంత్**




హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో.. (టిఎస్-ఎస్ఓ) తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ... తెలంగాణ అమరవీరుడు సిరిపురం యాదయ్య విగ్రహావిష్కరణ సొంత గ్రామంలో చేయడం సంతోషంగా ఉందన్నారు, మలిదశ తెలంగాణ ఉద్యమ అమరుడు సిరిపురం యాదయ్య 37వ జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించారు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ప్రాణ త్యాగం చేసి అమరుడయ్యారు భగభగ మండే మంటల్లో ఉద్యమ స్ఫూర్తిని జై తెలంగాణ జై జై తెలంగాణ అంటూ కలలుగన్న తెలంగాణ కోసం సమాన హక్కులు ప్రతి ఒక్కరికి అందజేయడమే లక్ష్యంగా అమరుడయ్యాడు ఓయూ ఎన్సిటీ గేట్ వద్ద ఒంటికి నిప్పు అంటించుకొని ఆత్మార్పణ చేశారు 85% గాయాలతో తెలంగాణ ఏర్పాటు కోసం ఆయన చనిపోయి నేడు తెలంగాణ వ్యాప్తంగా.. సిరిపురం యాదయ్య జయంతి వేడుకలు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగు తుందని తెలియజేశారు అదేవిధంగా ఉద్యమకారుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉండాలని ముఖ్యంగా అమరులైన కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్నికి విజ్ఞప్తి చేశారు ఈ యొక్క కార్యక్రమంలో.. అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మహేశ్వరం రాజేష్, తెలంగాణ ఉద్యమ నాయకురాలు లావణ్య జగన్, తెలంగాణ అమరుడు సిరిపురం యాదయ్య అన్నయ్య వదిన తో పాటు యాదయ్య మేనమామ దాస వెంకటయ్య నేత, తో పాటు వారి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

## తెలంగాణను స్థాపించిన జాతిపితకు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి17:-



తమ ఆరాధ్య నేత, తెలంగాణ ప్రదాత కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలియజేయడానికి రాష్ట్రవ్యాప్తంగా అభిమానులు, కార్యకర్తలు, పార్టీ నేతలు, సామాన్య ప్రజలు, యువత, మహిళలు ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసానికి తండోపతండాలుగా తరలి వచ్చారు.

ఈ సందర్భంగా కేసీఆర్ నివాస ప్రాంతం, జై తెలంగాణ.. జై కేసీఆర్ నినాదాలతో మారుమోగింది. ఒకరి తర్వాత ఒకరుగా, వరుసలో వస్తూ, తమ అభిమాన నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు, ఈ పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్నందుకు చాలా ఆనందంగా ఉందని అభిమానులు తెలియజేశారు. గులాబీ సైన్యం కేసీఆర్ తో కలిసి ఫొటోలు దిగారు.

## తెలంగాణ అమరవీరుడు సిరిపురం యాదయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి.

**- పాలమాకుల జంగయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి**

హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పరిధిలోని పెద్దపులి నాగారం గ్రామంలో అమరుడు సిరిపురం యాదయ్య 34వ జయంతి సందర్భంగా సిరిపురం యాదయ్య విగ్రహాన్ని పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో యువకిషోరం సిరిపురం యాదయ్య త్యాగం మరువలేనిదన్నారు. తెలంగాణ ప్రజలు నీళ్లు నిధులు నియామకాలు ప్రతి తెలంగాణ పౌరుడి సొంతమని తెలంగాణ సాధనలో భాగంగా తన ప్రాణానికి సైతం లెక్కచేయకుండా పెట్రోల్ పోసుకొని ప్రాణ త్యాగం చేసుకున్న అమరుడు సిరిపురం యాదయ్య ను తెలంగాణ గడ్డ మరువదని అన్నారు. తెలంగాణ సాధన కోసం తన ప్రాణానికి సైతం లెక్కచేయకుండా అమరుడైన యాదయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, 5 ఎకరాల భూమి ఇవ్వాలని ప్రభుత్వానికి కోరారు. ఈ కార్యక్రమంలో యాదయ్య కుటుంబ సభ్యులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్నాటి యాదయ్య, మహేశ్వరం సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి దత్తు నాయక్, మహేశ్వరశీ సిపిఐ మండల కార్యదర్శి దేవేంద్ర గౌడ్, బ్రహ్మాచారి, రాములు నరేష్ రాజు నరసింహ తదితరులు పాల్గొన్నారు బి. దత్తు నాయక్ సిపిఐ మహేశ్వరం నియోజకవర్గ కార్యదర్శి

## మహా శివరాత్రి సందర్భంగా ఐదేళ్లుగా నిరంతర అన్నదానం

**- కోళ్ల పడకల్ గ్రామవాసులు,తండా విట్టల్ గౌడ్ అన్నదమ్ముల సేవా కార్యక్రమం**



హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కేంద్రంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మహేశ్వరం మండలం కోళ్ల పడకల్ గ్రామానికి చెందిన తండా విట్టల్ గౌడ్ అన్నదమ్ములు గత ఐదు సంవత్సరాలుగా నిరంతరంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ భక్తులకు సేవ చేస్తున్నారు. ఫిబ్రవరి 17,2026న మహేశ్వరం శివగంగ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో భక్తి శ్రద్ధలతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అన్నదాత ప్రభు కుటుంబ సభ్యులు తండా విట్టల్ గౌడ్,తండా యాదయ్య గౌడ్,తండా రమేష్ గౌడ్,తండా శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మహా శివరాత్రి సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద వితరణ చేసి,పరమేశ్వరుని కృపాకటాక్షాలు అందరికీ కలగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువత,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘనంగా నిర్వహించారు. సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన భక్తులందరికీ నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ అమరవీరుడు సిరిపురం యాదయ్య జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన కాకి ఈశ్వర్ ముదిరాజ్

హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో తెలంగాణ అమరవీరుడు సిరిపురం యాదయ్య గారి 37వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బంగారుగళ్ల లాజర్. మహేశ్వరం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మొహమ్మద్ అబ్దుల్ జావిద్. ఆల్లె బిక్షపతి. మహేశ్వరం గ్రామపంచాయతీ సభ్యులు ఒత్తుల శాలిని సన్నీ కుమార్. శివగంగ ఆలయ కమిటీ డైరెక్టర్లు పేయ్యల దేవేందర్. ఏపూరి సాయిలు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్. కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షుడు గద గూటి హరికృష్ణ ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మండల్ చైర్మన్ మొహమ్మద్ ఇర్షాద్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా. కాంగ్రెస్ పార్టీ నాయకులు పుట్లగారి చందు. పేయ్యాల కృష్ణ. కాకి మల్లేష్ ముదిరాజ్. పీనమోని శ్రీకాంత్. తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ హైటెక్స్ లో ప్రతిష్టాత్మమైన 23వ బయో ఏసియా సదస్సు ప్రారంభం

(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి17:-

వ్యాక్సిన్ తయారీలో ప్రపంచ రాజధానిగా ఉన్న హైదరాబాద్‌ను జీవవైజ్ఞానిక రాజధానిగా ఎదిగేందుకు భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి బయోఏషియా–2026 సదస్సు వేదికగా జీవవిజ్ఞాన రంగానికి చెందిన ప్రపంచ దిగ్గజ కంపెనీలు, శాస్త్రవేత్తలు, నిపుణులకు పిలుపునిచ్చారు. తెలంగాణ దేశంలోని మిగతా రాష్ట్రాలతో కాకుండా ప్రపంచంలోని అగ్రగామి క్లస్టర్లతో పోటీ పడుతోందని, ఇప్పటికే గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు ప్రధాన గమ్యస్థానంగా మారిన హైదరాబాద్‌ను ఇప్పుడు అందరం కలిసి సమగ్ర జీవవిజ్ఞాన రంగానికి ప్రపంచ కేంద్రంగా తీర్చిదిద్దుదామని కోరారు. హైదరాబాద్ హైటెక్స్‌లో ప్రతిష్ఠాత్మకమైన 23వ బయో ఏషియా (2026) అంతర్జాతీయ సదస్సును ముఖ్యమంత్రి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి ప్రారంభించారు. ప్రధానంగా 'టెక్‌బయో అన్‌లీష్డ్ – ఏఐ, ఆటోమేషన్, జీవశాస్త్ర రంగంలో వస్తున్న విప్లవాత్మక పరిణామాలు' ఇతివృత్తంగా నిర్వహిస్తున్న ఈ ప్రపంచస్థాయి సదస్సులో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తెలంగాణలో పెట్టుబడులకు ప్రభుత్వం సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. "ప్రపంచ వ్యాక్సిన్ రాజధానిగా ఉన్న స్థితి నుంచి ప్రపంచ జీవవైజ్ఞానిక రాజధానిగా హైదరాబాద్ ఎదుగుతుంది. అందుకు తెలంగాణ ఉంది. తెలంగాణ అంటే వ్యాపారం. తెలంగాణ ఎదుగుతోంది. ఈ ఎదుగుదలలో భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు. "జీవవైజ్ఞానిక రంగంలో ప్రస్తుతం వస్తున్న ఆధునిక మార్పులను గమనిస్తే, పరిశోధన సంస్థలు, కార్పొరేట్లు, స్టార్టప్‌లు, చిన్న మధ్య తరహా సంస్థలు, ప్రభుత్వం మధ్య బలమైన భాగస్వామ్యం అవసరం ఉంది. ఆయా సంస్థలు, కార్పొరేట్లు విశ్వసనీయమైన, స్థిరమైన, భవిష్యత్తు కోసం మంచి వాతావరణాన్ని కోరుకుంటున్నారు. ఆ వాతావరణాన్ని తెలంగాణ అందిస్తుంది. అందుకు హైదరాబాద్ అనుకూలమైంది. బల్క్‌డ్రగ్స్ నుండి బయాలజిక్స్ వరకు, తయారీ నుండి ఆవిష్కరణ వరకు,




భారతదేశం నుండి ప్రపంచస్థాయి వరకు తెలంగాణ ముందుకు సాగుతోంది. తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి. +జజ లను స్థాపించండి. ఆవిష్కరణ కేంద్రాలను నిర్మించండి. మాలిక్యూల్స్ , ఔషధాలను డిజైన్, క్లినికల్ అనలిటిక్స్‌ను ప్రారంభించండి. ాా× ప్లాట్‌ఫామ్‌లను, డిజిటల్ తయారీ రంగాలను ముందుకు తీసుకెళ్లండి. అందుకు ప్రభుత్వం, యంత్రాంగం, శాస్త్రవేత్తలు, నైపుణ్యంతో కూడిన యువత మీ విజయంలో భాగస్వాములుగా ఉంటారు. 23 ఏళ్ల కిందట బయోఏషియా ప్రారంభమైనప్పుడు హైదరాబాద్ అంటే చార్మినార్, బిర్యానీ, ఔషధ తయారీ, సాఫ్ట్‌వేర్ నగరంగా గుర్తింపు ఉండేది. ఇప్పుడు హైదరాబాద్ ప్రపంచ వ్యాక్సిన్ తయారీ కేంద్రంగా కూడా నిలిచింది. దూరదృష్టి కలిగిన నాయకత్వం, స్పష్టమైన విధానాలు, నైపుణ్యంతో కూడిన మానవ వనరులు, ప్రతిష్టాత్మకమైన విద్యా సంస్థలు ఉండటం వల్ల హైదరాబాద్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు, పరిశోధన, డిజైన్ రంగాల్లో ప్రపంచ కేంద్రంగా ఎదిగింది. తెలంగాణలో గడిచిన రెండేళ్లలో జీవవిజ్ఞాన రంగంలో రూ. 73 వేల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయి. ఇటీవల దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సు సందర్భంగా తెలంగాణ నూతన లైఫ్ సైన్సెస్ పాలసీని ప్రకటించాం. జినోమ్ వ్యాలీని విస్తరించాం. అలాగే, ప్రపంచ స్థాయి పరిశోధనలు, ఆవిష్కరణల కోసం వన్–బయోను ప్రారంభించాం. జీవవైజ్ఞానిక రంగంపై మా ఆలోచనలను తెలంగాణతో పాటు మీ అందరితో పంచుకుంటున్నాను. ఇటీవలే మేం "తెలంగాణ రైజింగ్ 2047" విజన్‌ను ఆవిష్కరించాం. తెలంగాణ 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్నది మా లక్ష్యం. గ్రీన్ ఫార్మా సిటీ అభివృద్ధిని వేగవంతం చేస్తూ అనేక గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లను ఆహ్వానించాం. ఒక బలమైన సంకల్పంతో ఈ పురోగతిని సాధించాం. అందుకు ప్రత్యక్ష నిదర్శనమే బయోఏషియా–2026 సదస్సు. ఇప్పుడు బయోఏషియా తన పరిధిని విస్తరించుకుని "బయోవరల్డ్"గా మారుతోంది. ఈ సదస్సుకు ప్రపంచ వ్యాప్తంగా 500 ప్రముఖ సంస్థలు, దాదాపు 4 వేల మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యారు. ఫార్మా, బయోసైన్సెస్, బయోటెక్, బల్క్ డ్రగ్స్, వ్యాక్సిన్లు, హెల్త్‌కేర్ రంగాల్లో ప్రముఖులు, బిజినెస్ లీడర్స్ సదస్సులో పాల్గొన్నారు. హైదరాబాద్ లో లో జరుగుతున్న ఈ దీఅశీూాంఖు సదస్సు దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక వేదిక ( వరల్డ్ ఎకనామిక్ ఫోరం) లాంటి అంతర్జాతీయ గుర్తింపు పొందుతుందన్న విశ్వాసం నాకుంది" అని ముఖ్యమంత్రి పేర్కొంటూ, ప్రపంచ నలుమూలల నుంచి బయోఏషియా సదస్సుకు హాజరైన ప్రతినిధులకు స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా పెన్సిల్వేనియా యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసన్ ప్రొఫెసర్ బ్రూస్ ఎల్ లెవిన్ కి జినోమ్ వ్యాలీ ఎక్సలెన్స్ అవార్డు–2026 అందించారు.

## ప్రజల సౌకర్యమే లక్ష్యంగా, నాణ్యతే ప్రమాణంగా, వివేకానంద నగర్ ఫేజ్--2లో భూగర్భ డ్రైయినేజీ పునరుద్ధరణ పరిశీలన

**- - మాజీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి..!!**





హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి ఎల్బీనగర్.

మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ ఫేజ్--2లో రూ. 65 లక్షల వ్యయంతో చేపడుతున్న భూగర్భ డ్రైయినేజీ పునరుద్ధరణ పనులను స్థానిక కాలనీ సంక్షేమ సభ్యులు హెచ్ఎండబ్ల్యూఎస్ ఌ ఎస్ బి, టి ఎస్ ఎస్ పి డి సి ఎల్ అధికారులతో కలిసి మాజీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ... విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫర్మర్లు అడ్డుగా ఉన్న చోట్ల స్థానికులకు ఎలాంటి నష్టం కలగకుండా విద్యుత్ అధికారులతో సమన్వయం చేసుకొని పనులు జరగాలి అని సూచించారు. సరైన లెవెల్స్, నాణ్యత ప్రమాణాలతోనే డ్రైయినేజీ లైన్లు వేయాలి అని అధికారులను ఆదేశించారు. ప్రజల ఆరోగ్యం, కాలనీ అభివృద్ధే లక్ష్యంగా భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఈ పనులు ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ ఎస్ పి డి సి ఎల్ ాాజు శంకర్, హెచ్ఎమ్డబ్ల్యూఎస్ ఌ ఎస్ బి మేనేజర్ ప్రేమ్ కుమార్, స్థానిక కాలనీ అధ్యక్షులు శ్రీరామ్ రెడ్డి, సుబ్బారావు, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ ఎన్నిక వీడని ఉత్కంఠ

**- కోర్టు స్టే ఉత్తర్వుల వల్ల బ్రేక్**

**స్టే ఆర్డర్ పత్రాలు చూపించాలని బీఆర్ఎస్ కౌన్సిలర్లు పట్టు.**

(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి17:-

ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక తీవ్ర ఉత్కంఠ రేపుతోంది. ఉదయం నుంచి సాగుతున్న హైడ్రామా సాయంత్రం అవుతున్నా ఒక కొలిక్కి రాకపోవడంతో అటు నాయకుల్లో, ఇటు ప్రజల్లో ఉత్కంఠ రేగింది. కోర్టు నుంచి స్టే వచ్చిందన్న ప్రచారం జరుగుతున్నా, దానికి సంబంధించిన అధికారిక స్టే ఆర్డర్ కాపీ అందకపోవడంతో ప్రతిష్టంభన నెలకొంది. స్టే కాపీ రానప్పుడు ఎన్నికను ఎందుకు ప్రకటించడం లేదని బీఆర్ఎస్ సభ్యులు పట్టుబడుతున్నారు. వెంటనే "చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక పత్రం ఇవండి లేదా స్టే ఆర్డర్ కాపీని చూపించలి" అని వారు అధికారులతో వాగ్వాదానికి దిగారు. దాదాపు మూడు గంటలుగా సభ్యులు కార్యాలయంలోనే వేచి చూస్తున్నారు. ఉదయం 10:45 గంటలకు మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్న జిల్లా ఎన్నికల అబ్జర్వర్ మయాంక్ మిట్టల్ పరిస్థితిని సమీక్షించారు. అయితే, ఎలాంటి స్పష్టమైన నిర్ణయం తీసుకోకుండానే ఆయన అక్కడి నుంచి మధ్యలోనే వెళ్లిపోవడం చర్చనీయాంశంగా మారింది. పంచాయతీ తేలకుండానే అబ్జర్వర్ నిష్క్రమించడంతో గందరగోళం మరింత పెరిగింది. అధికా రులు నిబంధనల ప్రకారం వ్యవహరిం చాలి." అని స్థానిక నేతలు డిమాండ్ చేస్తు న్నారు. ఆందోళన బాటలో మద్దతు దారులు ఒకవేళ స్టే కాపీ అందకుండానే ఎన్నికను వాయిదా వేస్తే పరిస్థితి ఉద్రిక్తంగా మారే అవకాశం ఉంది. ఇప్పటికే కార్యాల యం వెలుపల భారీగా కార్యకర్తలు మోహ రించారు. ఆందోళనకు సిద్ధమవుతున్నారు. శాంతిభద్రతల సమ స్య తలెత్తకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. చివరి నిమిషంలో స్టే కాపీ అందుతుందా? లేక ఎన్నిక ప్రకటి స్తారా? అనేది ఇప్పుడు ఇబ్రహీంపట్నంలో హాట్ టాపిక్‌గా మారింది.



## ఇందిరా పార్క్ వద్ద గౌడ హక్కుల కోసం నిరాహార దీక్ష

**సంక్షేమానికి రూ.5000 కోట్లు కేటాయించాలని డిమాండ్ .**

హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి

హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ సమీపంలో కేజీకేస్ గౌడ రాష్ట్ర కార్యవర్గం సంఘం ఆధ్వర్యంలో గౌడ హక్కుల కోసం నిరాహార దీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీనివాస్ గౌడ్,పల్లె రవి గౌడ్,అఖిల భారత గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు,జేఏసీ కో–చైర్మన్ కూరెళ్ల వేములయ్య గౌడ్,గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బందారం అనిల్ గౌడ్ పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బందారం అనిల్ గౌడ్ మాట్లాడుతూ గౌడ సమాజ సంక్షేమం కోసం 2026–27 రాష్ట్ర బడ్జెట్‌లో రూ.5000 కోట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో గౌడ సమాజానికి ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కోరారు. నీరా కేఫ్ అంశంలో ప్రభుత్వం అవలంబిస్తున్న ద్వంద వైఖరిని వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన హెచ్చరించారు. గౌడుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహా వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు జిల్లాగా పెట్టే ప్రకటనను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ట్యాంక్ బండ్ పై గతంలో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ కాలంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి భూమి కేటాయించి నిధులు విడుదల చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ,ప్రస్తుత ప్రభుత్వం నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని కోరారు. కోకపేట్‌లో గౌడ భవన నిర్మాణానికి రూ.500 కోట్ల విలువైన భూమి కేటాయించి భూమి పూజ చేసినప్పటికీ పనులు నిలిచిపోయినందుకు ఆవేదన వ్యక్తం,వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. హైదరాబాద్ నగరంలో ఈత తాటి కల్లు కాంపౌండ్లపై జరుగుతున్న అక్రమ దాడులు,అరెస్టులు నిలిపివేసి నిరపరాధ గౌడ కార్మికులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గౌడ సంఘాల అధ్యక్షులు,నాయకులు,గౌడ సమాజ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

# ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న పత్రికలకూ అక్రెడిటేషన్లు ఇవ్వాలి

**- మంత్రి పొంగులేటిని కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు**



**హైదరాబాద్, ఫిబ్రవరి 17:** కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆర్ఎన్ఐ, పీఆర్ జీఐ రిజిస్ట్రేషన్ కలిగిన చిన్న,మధ్య తరహా పత్రికలకు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య రాష్ట్ర సమాచార, పౌరసంబధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. మంగళవారం ఆయన పలువురు ఫెడరేషన్ నాయకులు సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. మామిడి సోమయ్య మంత్రితో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత స్వరాష్ట్రంలో గత పదేండ్లు చిన్న, మధ్య తరహా పత్రికల అణచివేత కొనసాగిందని,ఇప్పటికైనా ప్రజా ప్రభుత్వంలో న్యాయం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం మీడియా సంస్థలకు ఈ సారి 44 వేలకు పైగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించినప్పటికీ, కేవలం ఎంపానల్మెంట్ అయిన కొన్ని పత్రికలకు,చానళ్ళకు మాత్రమే ఇస్తున్నారని, ఎంపానల్ కాని ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ రిజిస్ట్రేషన్ తో నడుస్తున్న అమిగతా పత్రికలకు ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఎంపానల్మెంట్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న అన్ని పత్రికలకు ఆయా పత్రికల సర్క్యులేషన్ ఆధారంగా జర్నలిస్టులందరికి అక్రెడిటేషన్ కార్డులిచ్చే వారని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఇవ్వడం లేదని, ఎంపానల్మెంట్ అనేది కేవలం ప్రభుత్వ అడ్వర్టయిజ్మెంట్లకే అని ఆయన మంత్రికి వివరించారు.ఆర్ఎన్ఐ, పీఆర్జీఐ గుర్తింపు ఉన్న పత్రికలను ఎంప్యానల్ చేయాలని,అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని మామిడి సోమయ్య మంత్రికి విజ్ఞప్తి చేశారు. ప్రింటింగ్ ప్రెస్ కోసం ఒక ఎకరం భూమిని ప్రభుత్వ నామినల్ ధరకు ఇచ్చి ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటుకు రుణ సదుపాయం కల్పించాలని కోరారు. జర్నలిస్టులకు అక్రెడిటేషన్ ఉన్న జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీలో ప్రయాణించేందుకు ఉచిత బస్ పాస్ ఇవ్వాలని, హెల్త్‌కార్డులు, భీమా సౌకర్యం కల్పించాలన్నారు. మంత్రిని కలిసిన వారిలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కో-కన్వీనర్ తన్నీరు శ్రీనివాస్, నాయకులు హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి.రవికుమార్, కో- కన్వీనర్లు శ్రీనివాస్ గౌడ్, బ్రహ్మం, సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాల్వాయి జానయ్య, హరి ప్రసాద్ తదితరులున్నారు.

# హనుమాన్ దేవాలయాన్ని దర్శించుకున్న మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్



**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి17:-**
టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్, కుటుంబ సమేతంగా కర్మన్ ఘాట్ లోని హనుమాన్ దేవాలయాన్ని దర్శించుకున్నారు. ఆలయ ఈవో లావణ్య, చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, ధర్మకర్తలు వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి.. వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ తరపున ఈవో, చైర్మన్, ధర్మకర్తలు, మధుయాష్క కుటుంబ సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చంపాపేట్ డివిజన్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, చెన్నగోని రవీందర్ గౌడ్, ఆలయ కమిటీ ధర్మకర్తలు దుర్గా రెడ్డి, కంచర్ల కవిత, ఎనుముల రవీందర్ రెడ్డి, నరేష్ గుప్తా, తోకటి కిరణ్, దిండు ప్రవీణ్ గౌడ్, బండి గారి శ్రీనివాస్, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాస్, పూల నాగరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, మెగావత్ గణేష్ నాయక్, నాయకులు దేరంగుల కృష్ణ, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, రేణు గౌడ్, గోపాల్ ముదిరాజ్, శ్రీనాథ్, సతీష్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో భేటీ అయిన, బీర్ల అయిలయ్య చామల కిరణ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి 10 02 2026 హైదరాబాద్**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ని తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆరు మున్సిపాలిటీల చైర్మన్,వైస్ చైర్మన్ తో పాటు కౌన్సిలర్లు అత్యధిక మెజార్టీతో గెలిపించి రేవంత్ రెడ్డి కి కానుకగా ఇస్తామన్న మాట మేరకు రేవంత్ రెడ్డి కలసి పలు అంశాలను చర్చించారు.ఆ తర్వాత జనగామ మున్సిపాలిటీలో బీర్ల ఐలయ్య ప్రత్యేక బాధ్యతలు అప్పజెప్పిన సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ ని ఎంపిక చేసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కానుకగా ఇచ్చారు.ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గం తో పాటు జిల్లాలో ఉన్న అన్ని మున్సిపాలిటీలను అభివృద్ధి చేయాలని వాటికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరుతూ జనగామ పార్టీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడం పలు అంశాలను చర్చించారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య చామల కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో భేటీ అయిన, బీర్ల అయిలయ్య చామల కిరణ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి 10 02 2026 హైదరాబాద్**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ని తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆరు మున్సిపాలిటీల చైర్మన్,వైస్ చైర్మన్ తో పాటు కౌన్సిలర్లు అత్యధిక మెజార్టీతో గెలిపించి రేవంత్ రెడ్డి కి కానుకగా ఇస్తామన్న మాట మేరకు రేవంత్ రెడ్డి కలసి పలు అంశాలను చర్చించారు.ఆ తర్వాత జనగామ మున్సిపాలిటీలో బీర్ల ఐలయ్య ప్రత్యేక బాధ్యతలు అప్పజెప్పిన సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ ని ఎంపిక చేసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కానుకగా ఇచ్చారు.ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గం తో పాటు జిల్లాలో ఉన్న అన్ని మున్సిపాలిటీలను అభివృద్ధి చేయాలని వాటికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరుతూ జనగామ పార్టీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడం పలు అంశాలను చర్చించారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య చామల కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.



# క్యాతనపల్లి మున్సిపాలిటీలో రాజకీయ ఉద్రిక్తతలు

**- మున్సిపల్ చైర్మన్ ఎన్నికల ప్రక్రియలో అక్రమాలపై కౌన్సిలర్ల ఆగ్రహం**

**హైదరాబాద్ ఎస్టేట్ మంచిర్యాల** మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల నేపథ్యంలో తీవ్ర రాజకీయ ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించకుండా అధికార యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకుని అప్రజాస్వామిక చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ కౌన్సిలర్లు తీవ్ర నిరసనకు దిగారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన సమయంలో దానిని అపహాస్యం చేస్తున్నారని విమర్శించారు.ఈ పరిణామాలకు నిరసనగా రేపు (18-02-2026) క్యాతనపల్లి బంద్‌కు పిలుపునిచ్చారు. వ్యాపారులు స్వచ్ఛందంగా షాపులు మూసివేసి బంద్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. అన్యాయాన్ని ఎదిరించడం ప్రతి పౌరుడి బాధ్యతని పేర్కొంటూ, శాంతియుతంగా నిరసనలో పాల్గొనాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మార్వో ఎదుటే అరాచకాలు జరిగాయని, అయినా అధికారులు మౌనం పాటించారని కౌన్సిలర్లు ఆరోపించారు. తమపై దాడి జరిగిందని నిరూపించగల ధైర్యం ఉంటే సీసీ కెమెరా రికార్డింగ్స్ బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. కుట్రపూరితంగా వాయిదాలు వేస్తూ తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఇది అధికార పార్టీ నాయకుల పిరికితనానికి నిదర్శనమని మండిపడ్డారు. ప్రమాణ స్వీకారం చేసిన రోజే తమపై దాడి జరిగిందని, అక్కడే ఉన్న మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే అడ్డుకునే ప్రయత్నం చేయలేదని ఆరోపించారు. సిపిఐ మహిళా అభ్యర్థి వేడుకుంటూ విన్నవించుకున్నా స్పందన లేదని, చివరకు పోలీసులు కూడా సహకరించలేదని వాపోయారు.

# నల్ల పోచమ్మ ఆలయంలో నవగ్రహ హోమం, అన్నదానం

**హైదరాబాద్, ఫిబ్రవరి 17,**
అమావాస్య సందర్భంగా, కోటి రాణి పార్క్ సమీపంలోని నల్ల పోచమ్మ ఆలయంలో మంగళవారం శాంతి, సమాజ శ్రేయస్సు కోసం దైవిక ఆశీస్సులు కోరుతూ పవిత్రమైన నవగ్రహ హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు, ఆలయ కమిటీతో కలిసి, ఆలయంలో ఉన్న భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ప్రభు బిరాదార్, గోవర్ధన్ లాల్, సునీల్, రవి కుమార్, ప్రవీణ్ యాదవ్, రామేశ్వర్ మిశ్రా, వీరేందర్ అవస్థి, నరేష్, ప్రముఖ సభ్యులు భక్తులు ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.భక్తులు, సమాజ సభ్యుల చురుకైన భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం భక్తి వాతావరణంలో జరిగింది.



# కాళేశ్వరం నీళ్లతో కష్టాలు తీర్చిన భగీరథుడు



**తొగుట, ఫిబ్రవరి 17:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలు సిద్దిపేట జిల్లా తొగుట మండలంలో ఆయన సాకారం చేసిన గోదావరి జలాల మధ్య నిర్వహించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు కేక్ కట్ చేసి కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. గోదావరి జలాలతో ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు.కేసీఆర్ 72వ జన్మదినోత్సవం సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి అనంతరం చందాపూర్‌లోని కూడవెల్లి వాగు మత్తడి వద్ద పొంగిపొర్లుతున్న గోదావరి జలాల మధ్య కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు తొగుట పీహెచ్‌సీలో మొక్కలు నాటారు. రోగులకు పండ్లు పంపిణీ చేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనితర సాధ్యమైన తెలంగాణ రాష్ట్రాన్ని సాకారం చేయడంతోపాటు తెలంగాణను 9 ఏళ్లలో దేశంలోనే అభివృద్ధి, సంక్షేమంలో ముందు వరుసలో నిలిపిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. తెలంగాణ సాధించడంతోపాటు కరువు కాటకాలతో తల్లడిల్లిన తెలంగాణలో గోదావరి జలాలు పారించడంతోపాటు నిధులు, నియామకాలు అందించి తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు మీద కేసీఆర్‌పై దుష్ప్రచారం చేస్తుందని, నేడు తాగునీళ్లు, సాగునీళ్లు, నాణ్యమైన కరెంటు, సంక్షేమ పథకాలు కేసీఆర్ చొరవతోనే సాధ్యమయ్యాయన్నారు. మండల ప్రజల పక్షాన కేసీఆర్‌కు జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఏడుపాయల దుర్గమ్మ, కొమురవెల్లి మల్లన్న, యాదాద్రి నర్సింహ్మస్వామి, కొండపోచమ్మ, వేములవాడ రాజేశ్వర స్వామి ఆశిస్సులతో, మళ్లీ సీఎం కావాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు.

# తిమ్మక్కపల్లిలో 'కనువిప్పు'.. సైబర్ మోసాలపై అవగాహన కల్పించిన పోలీసులు..!

**రాయపోల్, ఫిబ్రవరి 17 :** రాయపోల్ మండల పరిధిలోని తిమ్మక్కపల్లి గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో 'కనువిప్పు' అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తొగుట సీఐ లతీఫ్, ఎస్సై మానస గ్రామస్థులకు కీలక సూచనలు చేశారు. సీఐ లతీఫ్ మాట్లాడుతూ.. సమాజంలో జరుగుతున్న నేరాలు, సైబర్ మోసాలు, మరియు సామాజిక రుగ్మతలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా, చట్టాలపై అవగాహన పెంచుకోవాలని కోరారు.గుర్తు తెలియని వ్యక్తులకు ఓటీపీలు చెప్పకూడదని, ఫోన్‌కు వచ్చే అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని సీఐ సూచించారు. గంజాయి వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని, గ్రామంలో ఎవరైనా గంజాయి విక్రయిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని లతీఫ్ తెలిపారు. ఎస్.ఐ. మానస మాట్లాడుతూ.. వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని గ్రామస్థులకు వివరించారు. పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడూ ప్రజల రక్షణ కోసం అందుబాటులో ఉంటుందని ఈ సందర్భంగా సీఐ, ఎస్సైలు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సత్తు అశోక్ రెడ్డి, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.



Printed, Published & Owned by BATTU LAXMI NARAYANA ; Printed at BATTU PRINTERS, PLOT NO 30 .ROAD NO 2. MADHRA NAGAR. MANSURABAD .LBNAGAR R R DIST., TELANGANA, Published from BATTU.PUBLICATIONS, H.NO PLOT NO 30 .ROAD NO 2. MADHRA NAGAR. MANSURABAD .LBNAGAR, R R DIST. Editor: BATTU LAXMI NARAYANA, CELL:9951693876